THE HANS INDIA

# Cops on toes over security cover for IPL T20 matches in Hyd'bad

- Anti-sabotage checks to be conducted uninterrupted till the completion of each match
- As many as 2,800 police personnel to be deployed
- 360 surveillance cameras to be utilised



HANS NEWS SERVICE
HYDERABAD

WITH the IPL T20 cricket matches that Hyderabad will host on March 27 and April 5, the city police are preparing the ground for an effective security, mob control plan and sketching out the movement of IPL teams. The matches will be held at the Rajiv Gandhi International Cricket Stadium.

As many as 2,800 personnel from Rachakonda Police, Telangana State Special Police, Armed Reserve, Octopus, mounted police and traffic police will be deployed to ensure security. Additionally, 360 surveillance cameras will be utilized, along with anti-sabotage checks to enhance safety during the matches.

Rachakonda Police Commissioner, Tarun Joshi on Tuesday said "A joint command and control centre has been established to oversee CCTV video for prompt intervention as required. Anti-sabotage checks will be conducted uninterrupted till the completion of each match," said Tarun Joshi.

As part of the security arrangements, SHE Teams would be deployed to check stalking and harassment of women. To meet any contingency, ambulances and fire tenders are to be kept at the stadium.

Armed police will be strategically positioned in and around the stadium. Gates will open three hours before day matches and at 4:30 pm for night matches.

Restrictions on specific items will be enforced within the stadium during matches. The restricted items were Laptops, water bottles, banners, lighters, cigarettes and binoculars are among the items that the police said are disallowed into the stadium.

For day matches, the stadium gates open three hours before the match, while for night matches, they open at 4:30 pm. Additionally, there are restrictions on bringing specific items into the stadium during the match.

Traffic restrictions

In view of the IPL Match scheduled to be held at Rajiv Gandhi International Cricket Stadium, Uppal, On Wednesday, the Rachakonda Police have notified certain traffic diversions between 4 pm and 11.50 pm.

Heavy vehicles such as lorry, dumper, earthmover, RMC trucks, water tanker, and others from Warangal Highway towards Chengicherla will be diverted towards Chengicherla X road-Cherlapally-IOCL-NFC road.

Similarly, these vehicles from LB Nagar to Nagole will be diverted towards Nagole Metro Station to HMDA-Boduppal-Chengicherla X road and from heavy vehicles from Mallapur towards Nacharam IDA will be diverted to Habsiguda to Cherlapalli-Chengicherla.

TSRTC to run special buses

The Telangana State Road Transport Corporation (TSRTC) will operate over 60 special buses to Uppal stadium from various parts of the city during the IPL T20 cricket matches. These special RTC buses for cricket fans will be operated between 6 pm and 11:30 pm on March 27 and April 5.

According to TSRTC, the buses will operate on routes such as Koti, Charminar, Chandrayangutta, Kondapur, JBS, LB Nagar and BHEL to RGIC stadium.

The TSRTC buses will also be available after the completion of the IPL match at the stadium to pick up the return traffic. Controllers and enforcement squad teams will be available for hassle-free boarding and alighting of passengers at Uppal Stadium.

For the March 27 match, people can dial: 9959226140/9959224058/99592226138 and for April 5 match, dial: 9959226419/9959226137/ 9959226147.

# 360 CCTV cameras installed, joint command room set up for IPL security: Rachakonda CP

TFP I SAMIULLAH QUADRI
HYDERABAD, MAR 26



Rachakonda Police Commissioner Tarun Joshi addresses media in Hyderabad.

As the 17th edition of the TATA IPL-2024 cricket matches approaches, the Rajiv Gandhi International Cricket Stadium in Uppal, Hyderabad, is gearing up with an extensive array of security measures to ensure the safety and smooth conduct of the events. With approximately 39,000 seating capacity, the stadium is set to host matches on March 27, 2024, and April 5, 2024, including night matches.

Addressing a press meet, Rachakonda Police Commissioner Tarun Joshi said in a collaborative effort involving various law enforcement agencies, including the security wing, traffic division, and specialized forces such as TSSP/AR and Octopus teams, elaborate bandobast arrangements have been put in place. A total of about 2,800 police personnel have been deployed to maintain law and order and ensure the security of players and spectators. Key security measures include the installation of 360 CCTV cameras in and around the stadium, complemented by the establishment of a joint command and control room for real-time monitoring of CCTV footage. Anti-sabotage checks are being conducted continuously, and scanners have been installed to detect explosives and prohibited items. Additional measures include the deployment of bomb disposal teams, sniffer dogs, and separate teams to check the movements of antisocial elements.

Mobile technicians have been stationed at each gate to inspect spectators' mobile phones, while separate teams oversee vendor activities and supervise police personnel.

# Tight security at cricket stadium for IPL matches

**PNS** ■ HYDERABAD

In view of the 17th edition of TATA Indian Premier League (IPL)-2024 first schedule cricket matches which will be held on March 27and April 5, Rachakonda Commissioner Tarun Joshi said, "The Rajiv Gandhi International stadium has approximately 39,000 seating capacity. In order to avoid any untoward incidents during the match days, a series of unprecedented measures were taken up at Uppal cricket stadium for the smooth run of the cricket matches. For safety and security of players and spectators, elaborate bandobast arrangements are being made in coordination with different wings, and four fire tenders with fire fighting squad would be in place. About 2,800 police personnel are deployed for bandobast. Gate No.1 is only for players, others are not allowed. Spectators are allowed through gates as per their ticketing and evacuation plan is ready for any emergency situation."



Rachakonda CP Tarun Joshi

He also stated that a total of 360 CCTV cameras are being installed including the places at vehicle check points, parking places to cover the entire area of the stadium, en route and parking areas in and around the stadium. The services of the bomb disposal team and sniffer dogs were pressed into service to ensure safety in the stadium and parking places. Three persons of mobile technicians were deployed at each gate for checking spectators' mobile phones.

Moreover, the spectators are not allowed to carry laptops, banners, water bottles, cameras, outside eatables into the stadium. A separate SHE Teams/Anti-Eve-Teasing team has been established in order to control eve-teasing.

In regards to parking lots for public, he said that the viewers are not being allowed to park any vehicles on either side of the main road from Genpact to Uppal ring road.

# ఐపిఎల్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు

- 2,800 మంది పోలీసులతో భద్రత
- స్టేడియం వద్ద 360 సిసి కెమెరాల ఏర్పాటు
- ల్యాప్‌టాప్, వాటర్ బాటిల్స్, బ్యానర్లు, బైనాక్యులర్స్ నిషేధం
- బ్లాక్‌లో టిక్కెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు
- వివరాలు వెల్లడించిన సిపి తరుణ్ జోషి



**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ కోసం భారీ భద్రత ఏర్పాటు చేశామని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. క్రికెట్ మ్యాచ్ ఏర్పాట్ల గురించి ఉప్పల్ స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి తరుణ్ జోషి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2,800 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం రాత్రి ముంబయి ఇండియన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనుందని తెలిపారు. స్టేడియం వద్ద 360 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. స్టేడియం సీటింగ్ సామర్థ్యం 39,000 ఉందని, స్టేడియం లోపల, వెలుపల భారీగా పోలీసులను మోహరిస్తామని తెలిపారు. ల్యాప్ ట్యాప్, వాటర్ బాటిల్స్, బ్యానర్స్, లైటర్స్, సిగరెట్స్, బైనాక్యులర్స్‌పై నిషేధం విధించామని, స్టేడియం లోపలికి ఎలాంటి వస్తువులు తీసుకురావొద్దని స్పష్టం చేశారు. బ్లూటూల్స్ అనుమతిస్తామని, స్టేడియం పరిసరాల్లో షీ టీమ్స్ నిఘా ఉంటుందన్నారు. మ్యాచ్‌కు 3గంటల ముందు నుంచి ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామన్నారు. నాలుగు అంబులెన్స్‌లు, మెడికల్ టీమ్స్, ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. టికెట్ కొనుగోలు చేసిన వారి కోసం పార్కింగ్ సదుపాయం కల్పించామన్నారు. స్టేడియం వద్ద బ్లాక్ టికెట్స్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మ్యాచ్ నిర్వహణ కోసం పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సీపీ చెప్పారు. సిసి టివిల ఫుటేజీలను పర్యవేక్షించడానికి జాయింట్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సబ్ ఇన్‌స్పెక్టర్, అంతకంటే ఎక్కువ ర్యాంక్ ఉన్నవారికి విహెచ్‌ఎఫ్ సెట్లను కేటాయించామని, వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామని తెలిపారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన స్కానర్‌లు, వేదిక లోపల పేలుడు పదార్థాలు, ఇతర నిషేధిత పదార్థాలను గుర్తించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. స్టేడియం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతను పర్యవేక్షించడానికి బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు.

అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా కోసం ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. ఆక్టోపస్, ఎస్‌జిఎస్ బృందాలతో స్టేడియం చుట్టుపక్కల అదనపు బందోబస్త్ ఏర్పాటు చేశామని తెలిపారు.

### ఈ వస్తువులు నిషేధం

ల్యాప్‌టాప్‌లు, బ్యానర్‌లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టె, లైటర్‌లు, పదునైన మెటల్, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్‌లు, రైటింగ్ పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్‌లు, పెర్ఫ్యూమ్‌లు, బ్యాగులు, తినుబండారాలు వంటి వాటిని స్టేడియంలోకి అనుమతించరు.

### పార్కింగ్ స్థలాలు....

జెన్‌ప్యాక్ట్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు, ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి విశాల్ మార్ట్, రామంతపూర్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలను పార్క్ చేయరాదు. వాహనాలను టిఎస్ఐఐసి పార్కింగ్ ప్రాంతంలోనే పార్కింగ్ చేయాలి. ద్విచక్రవాహనాలు, కార్లకు సరిపడినంత పార్కింగ్ స్థలాలు కేటాయించారు. శారీరక వికలాంగులు, పాస్‌లు కలిగి ఉన్నవారు రామంతాపూర్ రహదారి నుండి ప్రవేశించాలి. ప్లేస్‌బిలోని పార్కింగ్ స్లాట్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేసిన తర్వాత ఔటర్ గేట్ నంబర్ 3 (సర్వీస్ ఎంట్రీ) ద్వారా స్టేడియంలోకి ప్రవేశించవచ్చు.

### ట్రాఫిక్ ఆంక్షలు

ఎల్‌బి నగర్, వరంగల్ రూట్ నుంచి వచ్చే భారీ గూడ్స్ వాహనాలను హబ్సిగూడ వైపు మ్యాచ్ జరిగే సమయంలో అనుమతించరు. వాటిని వేరే మార్గాల్లో మళ్లిస్తారు. ఈసీఐఎల్, కుషాయిగూడ, చెర్లపల్లి నుంచి ఉప్పల్ ఎక్స్ రోడ్డు వైపు వచ్చే భారీ గూడ్స్ వాహనాలను మల్లాపూర్ వంతెన, చెంగిచెర్ల ఎక్స్ రోడ్డు (వరంగల్ మార్గం), ఎల్‌బీ నగర్ జంక్షన్‌ల మీదుగా మళ్లించారు.

# సాయంత్రం 4.30 నుంచే స్టేడియంలోకి అనుమతి

**ఉప్పల్/సికింద్రాబాద్, వెలుగు:** ఉప్పల్ స్టేడియంలో బుధవారం జరగనున్న సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. 2,800 మంది పోలీసులు, 360 సీసీ కెమెరాలతో నిఘా పెట్టినట్లు వెల్లడించారు. మంగళవారం స్టేడి

- హైదరాబాద్ వర్సెస్ ముంబై మ్యాచ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- 2,800 మంది పోలీసులు, 360 సీసీ కెమెరాలతో నిఘా
- రాచకొండ సీపీ తరుణ్ జోషి

యంలోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సీపీ మీడియాతో మాట్లాడారు. ఫ్యాన్స్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ముంబై, హైదరాబాద్ మ్యాచ్ కు 39 వేల మంది ఫ్యాన్స్ రానున్నారని



తెలిపారు. స్టేడియం పరిసరాల్లో 300 మంది ట్రాఫిక్ పోలీసులు, 918 మంది సివిల్ పోలీసులు, 12 ప్లాటూన్ల స్పెషల్ ఫోర్స్ పోలీసులు, రెండు ఆక్టోపస్ టీమ్స్, 10 మౌంటెడ్ పోలీస్, 10 వజ్రా వాహనాలు, ఎస్ బీ , సీసీఎస్, ఎస్ఓటీ తదితర పోలీస్ బలగాలు విధుల్లో ఉండి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయన్నారు. నాలుగు వేల కార్లు, ఆరు వేల బైకుల పార్కింగ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. స్టేడియం లోపల మఫ్టీలో లేడీ పోలీసులు డ్యూటీలో ఉంటారని, ఎవరైనా ఈవ్ టీజింగ్ కు పాల్పడితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఎంట్రీ గేట్ వద్ద స్కానర్లు పెట్టామని, క్షుణ్ణంగా తనిఖీ చేశాకే లోనికి అనుమతిస్తామని చెప్పారు. రామంతాపూర్, ఉప్పల్, హబ్సిగూడ రోడ్డులో ఎలాంటి వాహనాల పార్కింగ్ కు అనుమతించబోమని, ఎవరైనా రోడ్ల వెంట వెహికల్స్ పార్క్ చేస్తే సీజ్ చేస్తామని వెల్లడించారు. రోడ్డుకు ఇరువైపులా నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. మ్యాచ్ టైంలో ఎల్బీనగర్, వరంగల్ నుంచి హబ్సిగూడ వైపు వచ్చే భారీ వెహికల్స్ ను అనుమతించబోమని, సదరు వెహికల్స్ చంగిచర్ల మీదుగా వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈసీఐఎల్, కుషాయిగూడ, చర్లపల్లి నుంచి ఉప్పల్ వైపు వచ్చే వెహికల్స్ ను మల్లాపూర్, చంగిచర్ల క్రాస్ మీదుగా డైవర్ట్ చేస్తామని చెప్పారు. పాస్ లు కలిగిన దివ్యాంగులు గేట్ నంబర్ 3 నుంచి స్టేడియంలోకి రావాలని సూచించారు. సాయంత్రం 4.30గంటల నుంచి ఫ్యాన్స్ ను స్టేడియంలోకి అనుమతిస్తామని వెల్లడించారు.

**స్టేడియంలోకి ఇవి తీసుకురావద్దు**

ల్యాప్ టాప్ లు, వాటర్ బాటిళ్లు, బ్యానర్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మ్యాచ్ బాక్సులు, సిగరెట్లు, లైటర్లు, పదునైనా కత్తులు, బ్లేడ్లు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యూలర్లు, రైటింగ్ పెన్స్, బ్యాటరీలు, హెల్మెట్లు, పెర్ఫ్యూమ్ బాటిల్స్, బ్యాగులు, ఫుడ్ ఐటమ్స్ స్టేడియంలోకి తీసుకురావొద్దని సీపీ సూచించారు. స్టేడియం వద్ద బ్లాక్ లో టికెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మ్యాచ్ సందర్భంగా మెట్రో, ఆర్టీసీ అధికారులు అదనపు సర్వీసులను నడుపుతున్నారని, వినియోగించుకోవాలని సూచించారు.

# ఐపీఎల్‌కు పటిష్ఠ బందోబస్తు

**● 2,500 మంది పోలీసులతో పహారా ● మీడియా సమావేశంలో రాచకొండ సీపీ తరుణ్ జోషి**



హైదరాబాద్ సిటీ, మార్చి26 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ స్టేడియంలో బుధవారం జరగనున్న ఐపీఎల్-2024 (ఇండియన్ ప్రీమియర్ లీగ్) మ్యాచ్‌కి 2500 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి వెల్లడించారు. ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. బుధవారం సాయంత్రం ముంబై ఇండియన్స్ సన్‌రైజర్స్ మధ్య మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. స్టేడియాన్ని మంగళవారం నుంచే తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా సిబ్బందితో పాటు డీసీపీలు, ఏసీపీలు నేరుగా స్టేడియంలో తిరుగుతూ భద్రతను పర్యవేక్షించనున్నట్లు సీపీ తెలిపారు. ప్రత్యేకంగా 360 సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సిస్టమ్‌ను గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేశామన్నారు. కమాండ్ కంట్రోల్ నుంచి ఐటీ సెల్ అధికారులు మానిటరింగ్ చేస్తారు. మహిళలకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా, పోకిరీలు, ఆకతాయిలు వేధించకుండా షీటీమ్ బృందాలను మఫ్టీలో ఉంటారన్నారు.

**వీటిని అనుమతించరు**

- ల్యాప్‌టాప్స్, కెమెరాలు, మ్యాచ్‌బాక్స్‌లు, బైనాక్యులర్స్, బ్యాటరీలు, బ్యాగులు, బ్యానర్స్ సిగరెట్లు, లైటర్స్, కాయిన్స్, హెల్మెట్స్, బయటి నుంచి తెచ్చే తినుబండారాలు, వాటర్ బాటిల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, షార్ప్ మెటల్ వస్తువులు, వైరింగ్ పెన్స్‌కు అనుమతి లేదు.
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్స్‌ను వాహనం వద్దనే ఉంచి లాకింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి.

## ఆర్టీసీ 60 ప్రత్యేక బస్సులు

ఉప్పల్ స్టేడియంలో మార్చి 27న, ఏప్రిల్ 4న జరిగే ఐపీఎల్ మ్యాచ్ చూసేందుకు గ్రేటర్‌లోని పలు ప్రాంతాల నుంచి వచ్చే అభిమానుల కోసం 60 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులు ఆయా రోజుల్లో సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మెహిదీపట్నం, ఘట్‌కేసర్, హయత్‌నగర్, ఎన్జీవోస్‌కాలనీ, ఇబ్రహీంపట్నం, ల్యాబ్ క్వార్టర్స్, కోఠి, అఫ్జల్‌గంజ్, లక్డీకాపూల్, దిల్‌సుఖ్‌నగర్, జీడిమెట్ల, కేపీహెచ్‌బీ, మేడ్చల్, వియాపూర్, జేబీఎస్, ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్, బోయిన్‌పల్లి, చార్మినార్, చాంద్రాయణగుట్ట, కొండాపూర్, బీహెచ్ఈఎల్, ఎల్బీనగర్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి స్టేడియానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బస్సుల వివరాలు, ఇతర సమాచారం కోసం 9959226160 (కోఠి), 9959226154 (రేతిఫైల్ బస్‌స్టేషన్) నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

**ట్రాఫిక్ మళ్లింపులు**

ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్నందున నగరంలోకి వచ్చే హెవీ వాహనాలను దారిమళ్లిస్తామని సీపీ తరణ్‌జోషి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11.50 వరకు వాహనాల మళ్లింపులు అమల్లో ఉంటాయన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధం

## రాచకొండ సీపీ తరుణ్‌జోషి

ఉప్పల్, మార్చి 26 : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం నిర్వహించే ఐపీఎల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధం చేశారు. స్టేడియంలో ముంబై ఇండియన్స్- సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య బుధవారం సాయంత్రం మ్యాచ్ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఈ మేరకు చేపట్టిన భద్రతా చర్యలపై రాచకొండ సీపీ తరుణ్‌జోషి, మల్కాజిగిరి డీసీపీ పద్మజ వివరాలు వెల్లడించారు. స్టేడియంలో 2800 మంది సిబ్బందితో భద్రత, 360 సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా మ్యాచ్ సమయంలో భారీ వాహనాలను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. మ్యాచ్‌కు మూడు గంటల సమయం ముందు నుంచే స్టేడియంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు. భద్రతలో భాగంగా అంబులెన్స్, మెడికల్, ఫైరింజన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రేక్షకులు వాహనాలను నిర్దేశిత ప్రాంతంలో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు. బ్లాక్‌లో టికెట్స్ విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

### ట్రాఫిక్ మళ్లింపు.. ఆంక్షలు..

ఉప్పల్‌లో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా బుధవారం సాయంత్రం 4 నుంచి రాత్రి 11.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు. బోడుప్పల్, చెంగిచెర్ల, పీర్జాదిగూడ నుంచి వచ్చే వాహనాలను హెచ్‌ఎండీఏ భగాయత్ లే అవుట్ ద్వారా నాగోల్ వైపు మళ్లిస్తామని, అదేవిధంగా నాగోల్ నుంచి వచ్చే వాహనాలు మెట్రో స్టేషన్ నుంచి యూ టర్న్ తీసుకొని, భగాయత్ లేఅవుట్ నుంచి వెళ్లాలని తెలిపారు. తార్నాక నుంచి వచ్చే వాహనాలను హబ్సిగూడ చౌరస్తా నుంచి నాచారం వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తామని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ డా.తరుణ్‌జోషి

ట్రాఫిక్ ఆంక్షలు దృష్టిలో పెట్టుకొని వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

### ఈ వస్తువులు నిషేధం... సూచనలు

షార్ప్ మెటల్స్, బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ల్యాప్‌టాప్, వాటర్‌బాటిల్స్, బ్యానర్స్, లైటర్స్, సిగరేట్స్, బైనాక్యులర్స్, హెల్మెట్లు, ఫర్ఫ్యూమ్స్, ఫుడ్ ఐటమ్స్, తదితర వస్తువులు స్టేడియంలోకి అనుమతి లేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత పోలీసులు సూచించిన విధంగా ప్రేక్షకులు వెళ్లాలని సీపీ పేర్కొన్నారు. మ్యాచ్ మధ్యలో స్టేడియంలోకి ఎవరూ రావద్దని చెప్పారు. ఉప్పల్ స్టేడియంలో ఏడు మ్యాచ్‌లు జరుగనున్నాయి. 39 వేల మంది సామర్థ్యం కలిగిన స్టేడియంలో ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మెట్రోరైలు సమయాన్ని పొడిగించారు. సీసీ కెమెరాలతో పూర్తిస్థాయి నిఘాను ఏర్పాటు చేశామన్నారు.



# ఐపిఎల్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు

- 2,800 మంది పోలీసులతో భద్రత
- స్టేడియం వద్ద 360 సిసి కెమెరాల ఏర్పాటు
- ల్యాప్‌టాప్, వాటర్ బాటిల్స్, బ్యానర్లు, బైనాక్యులర్స్ నిషేధం
- బ్లాక్‌లో టికెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు
- వివరాలు వెల్లడించిన సిపి తరుణ్ జోషి